RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 363 పేజీలు - 05 వెల - 04/- గురువారం19 సెప్టెంబర్ 2024

# జమిలి ఎన్నికలకు కేంద్రం ఓకే

## రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఆమోదం
## రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు





న్యూఢిల్లీ ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 18 : దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

మిగతాది 2లో...



# నూతన మద్యం పాలసీకి గ్రీన్ సిగ్నల్.!

- ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ... కీలక నిర్ణయాలు !
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ భేటీ
- సమావేశం వివరాలను మీడియాకు తెలిపిన మంత్రి పార్థసారథి
- వాలంటీర్ల కాలపరిమితి గతేడాదే ముగిసిందని వెల్లడి

**కానీ జగన్ వాలంటీర్ల సర్వీస్ ను పొడిగించలేదని ఆరోపణ**

అమరావతిఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 18 : సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఏపీ క్యాబినెట్ భేటీ ముగిసింది. క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలు, చర్చించిన అంశాలు, ఆమోదం తెలిపిన అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియా సమావేశం ద్వారా వెల్లడించారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రభుత్వ శాఖలతో సమీకృతం చేస్తూ ఒక సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రిమండలి సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. మిగతాది 2లో...

# వైసీపీకి భారీ షాక్.. జగన్ కు బాలినేని రాం రాం.!

- లేఖను జగన్ కు పంపించిన బాలినేని
- కొంత కాలంగా వైసీపీ అధిష్ఠానంపై అసంతృప్తి
- బాలినేని జనసేనలో చేరే అవకాశం



# చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం సంతోషంగా ఉంది.!



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు
- ఎమ్మెల్యేలతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- చంద్రబాబు సారథ్యంలో పనిచేయడం
- ఆనందంగా ఉందన్న పవన్

**ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18:** చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు డిప్యూటీ సీఎం పవన్? కల్యాణ్?. చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభ సమావేశంలో పాల్గొన్న పవన్? కల్యాణ్? కేవలం 100 రోజుల్లో చాలా హామీలు నెరవేర్చామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు.

మిగతాది 2లో...



# ముంబయి నటి కేసులో లోతైన విచారణ.!

### -డీజీపీ ద్వారకా తిరుమలరావు

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18: ముంబయి నటి కేసులో ఇంకా లోతైన విచారణ జరగాల్సి ఉందని డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి వద్ద అభియోగాలను ప్రస్తావించి వారి సమక్షంలో విచారణ జరుపుతామన్నారు. దీనికి మరికొంత సమయం పడుతుందన్నారు. పోలీసుల సంక్షేమం కోసం కొన్ని కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు డీజీపీ చెప్పారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మిగతాది 2లో...

# వాస్తవాలు మాట్లాడితే ఉగ్రవాది అంటారా?



- రాహుల్ గాంధీని టెర్రరిస్టు అన్న బీజేపీ
- విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ధర్నా
- బీజేపీ మతతత్వ పార్టీ అంటూ షర్మిల మర్శలు

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18 :కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పెద్ద టెర్రరిస్టు అంటూ బీజేపీ, శివసేన (షిండే) పార్టీలకు చెందిన నేతలు చేసిన వ్యాఖ్యలపై ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. వీరి వ్యాఖ్యలకు నిరసనగా విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ధర్నా నిర్వహించింది. మిగతాది 2లో...

## 100 రోజుల పాలన..




# దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్

- ఈ నెల 20 నుండి 26 వరకు ప్రజాప్రతినిధులు ప్రజల్లో ఉండాలి.
- టీడీపీ, జనసేన, బీజేపీ కలయిక శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నా.
- కూటమి పార్టీల ఎమ్మెల్యే, ఎంపీలు, ఎమ్మెల్సీ సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు.
- ఈ నెల 20 నుండి వారంరోజుల పాటు చేపట్టబోయే 'ఇది మంచి ప్రభుత్వం' పోస్టర్ ఆవిష్కరణ.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్18: 'కేంద్రం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు కావొస్తోంది...ఈ వంద రోజుల్లో పాలనాపరంగా 1000 అడుగులు ముందుకు వేశాం. ఈనెల 20వ తేదీ నుండి 26 వరకు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే వాటిని ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలి. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తే పాలన ఎలా ఉంటుందో ఈ 100 రోజులు ఒక ఉదాహరణ. ప్రజాప్రతినిధులంతా నెలకు పది రోజుల పాటు ప్రజల్లో ఉండాలి' అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరితో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం కూటమి ప్రజాప్రతినిధులను ఉద్దేశించి చంద్రబాబు ప్రసగించారు. మిగతాది 4లో...

# నూతన మద్యం పాలసీకి గ్రీన్ సిగ్నల్.!

(మొదటి పేజీ తరువాయి)

.రాష్ట్రంలో మొత్తం 2.63 లక్షల మంది వాలంటీర్లు ఉన్నారని, వారిలో 1.07 లక్షల మంది రాజీనామా చేశారని పార్థసారథి వివరించారు. పాలన అంతా వాలంటీర్ల మీదే నడుస్తోంది అన్నట్టుగా గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందని విమర్శించారు. వాలంటీర్లే మెరుగైన సేవలు అందిస్తున్నారు, ప్రభుత్వ విజయానికి వారే ముఖ్య కారకులని కూడా చెప్పుకున్న గత ప్రభుత్వం... 2023 ఆగస్టు 15 తర్వాత వారి సేవలను పొడిగించకుండా ఎందుకు మోసం చేసిందన్నది అర్థంకాని విషయం అని పేర్కొన్నారు. 2023లోనే వాలంటీర్ల పదవీకాలం ముగిస్తే, ఎందుకు పొడిగించలేదని ప్రశ్నించారు. వాలంటీర్లు సర్వీస్ లో ఉన్నారో, లేదో కూడా అర్థంకాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇలా వాలంటీర్లను మోసం చేయడానికి కారణాలేంటో కూడా గత ప్రభుత్వంలో ఉన్నవారే చెబితే బాగుంటుందని మంత్రి పార్థసారథి సూచించారు. ఏదేమైనా గానీ సమగ్ర నివేదికతో రావాలని సంబంధిత శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, వాలంటీర్ల విషయంలో తమ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఇక, వాలంటీర్లకు దినపత్రిక కొనుగోలు చేసేందుకు ప్రతినెలా ఇస్తున్న రూ.200 రద్దు చేస్తున్నట్టు మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. దినపత్రిక కొనుగోలుకు సంవత్సరానికి గత ప్రభుత్వంలో రూ.102 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. దినపత్రిక కొనుగోలుపై విచారణకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు.

ఇంటింటికి వెళ్లి 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలన గురించి వివరించేలా కార్యాచరణ

నూతన మద్యం విధానంపై మంత్రివర్గ సమావేశంలో చర్చ

అందుబాటులోకి నాణ్యమైన మద్యం బ్రాండ్లు... సగటు మద్యం ధర రూ.99గా నిర్ణయం

భోగాపురం ఎయిర్ పోర్టు పేరును మార్చేందుకు క్యాబినెట్ నిర్ణయం

ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ 'స్టెమీ' పథకం

ఆధార్ తరహాలో విద్యార్థులకు 'అపార్' గుర్తింపు కార్డులు

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన

రాష్ట్ర హోంశాఖలో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు... కార్పస్ ఫండ్ గా రూ.10 కోట్లు

ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి డీమ్డ్ హోదా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం

రూ.1000 కోట్లతో రాష్ట్రంలో బిట్స్-పిలానీ విద్యాసంస్థ స్థాపనకు చర్యలు

చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి సిఫారసు

కౌలు కార్డుల నమూనా మార్చాలని క్యాబినెట్ నిర్ణయం.

రైతు సంతకం అవసరం లేకుండానే కౌలు కార్డుల జారీపోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు పాత ఏజెన్సీకే ఇవ్వాలని నిర్ణయం

మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం


# జమిలి ఎన్నికలకు కేంద్రం ఓకే

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ – వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.ఐ

# వైసీపీని ఆ ముగ్గురే 'కాపు' కాయగలరా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18: వైసీపీ నుంచి ఒక్కరొక్కరుగా బయటకు వచ్చేస్తున్నారు. దీంతో ఫ్యాన్ కు రాష్ట్రంలో గాలి ఆడటం లేదు. ఇంత కాలం వైసీపీకి 'కాపు' కాసిన నేతలు కూడా దూరం జరుగుతున్నారు.గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలలో బలమైన సామాజిక వర్గానికి చెందిన నేతలు వైసీపీని వీడుతున్నారు. అలాంటి వారిలో ఇంత కాలం జగన్ కు సన్నిహితంగా ఉన్న వారే ముందుగా బయటకు వస్తుండటం విశేషం. ఇప్పటికే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఆళ్ల నాని, గుంటూరు జిల్లా కు చెందిన కిలారు వెంకటరోశయ్యలు, జగన్ కు, వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. ఇరువురూ కూడా వారి వారి నియోజకవర్గాలలో బలమైన నేతలే.



ఇరువురూ కూడా జగన్ కు సన్నిహితులుగా ముద్రపడిన వారే. అయితే ఎన్నికల ఫలితాల తరువాత కొంత కాలం పాటు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న వీరు.. ఆ తరువాత పార్టీకి గుడ్ బై చెప్పేశారు. ఆ సందర్భంగా వారు జగన్ తీరు పట్ల కొన్ని సునిశిత వ్యాఖ్యలు కూడా చేశారు. ఇప్పుడు తాజాగా ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన సీనియర్ నేత సామినేని ఉదయభాను పార్టీని వీడేందుకు రెడీ అయిపోయారు. ఉదయభాను వైఎస్సార్ హయాం నుంచి ఆయనకు, ఆయన తరువాత జగన్ కు సన్నిహితంగా ఉంటూ వచ్చారు. ఆయన జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఒక సారి కాంగ్రెస్ నుంచి, ఆ తరువాత రెండో సారి వైసీపీ నుంచి ఆయన అసెంబ్లీకి ఎన్నికయ్యారు.జగన్ కేబినెట్ లో మంత్రి పదవి ఆశించి భంగపడిన సామినేని ఉదయభాను అప్పటి నుంచి జగన్ పట్ల, వైసీపీ పట్ల ఒకింత అసంతృప్తిగానే ఉన్నారు. అయితే జగన్ సామినేని ఉదయభానుకు మంత్రి పదవి ఇవ్వడానికి ఒక షరతు పెట్టారు. అదేమిటంటే జనసేనానిని పవన్ కల్యాణ్ పై వ్యక్తిగత దూషణలు, విమర్శలు చేయాలని, అయితే అందుకు సామినేని ఉదయభాను అంగీకరించలేదు. దాంతో జగన్ ఆయనను దూరం పెట్టారు.పవన్ పై ఇష్టారీతిన విమర్శలు, వ్యక్తిగత దూషణలతో రెచ్చిపోవడానికి రెడీ అయిన పేర్నినాని, అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్ వంటి వారికి ప్రాధాన్యత ఇచ్చారు. ఇప్పుడు సామినేని ఉదయభాను జనసేన గూటికి చేరే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇప్పటికే సామినేని ఉదయభాను జనసేన నాయకుడు నాగబాబుతో టచ్ లోకి వెళ్లారని అంటున్నారు. అలాగే పవన్ కల్యాణ్ కూడా ఉదయభాను జనసేనలో చేరికను గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనీ జనసేన వర్గాలు చెబుతున్నాయి.

పార్టీలో సామినేని ఉదయభానుకు కీలక పదవి కూడా ఇచ్చే అవకాశాలున్నాయని అంటున్నారు. అదలా ఉంచితే..కాపు సామాజిక వర్గానికి చెందిన నేతలు ఒకరి వెంట ఒకరు అన్నట్లుగా వైసీపీకి గుడ్ బై చెప్పేస్తున్నారు. పరిస్థితి చూస్తుంటే వైసీపీలో కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్ లే మిగిలేటట్లు ఉన్నారు. వారు వైసీపీకి 'కాపు' కాయగలరా అన్న అనుమానాలను పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే వారు తమ నోటి దురుసుతో ప్రజలలో ప్రతిష్ట కోల్పోయారు.

# వైసీపీకి భారీ షాక్..
# జగన్ కు బాలినేని రాం రాం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18: మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. వైసీపీ గుడ్ బై చెప్పి జనసేన పార్టీలో జాయిన్ అయ్యేందుకు సిద్దమైన బాలినేని%% రాజీనామా సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేసారు.వైసిపి లో ఒక కోటరీ గతంలో నడిచింది ఇప్పుడూ కూడా నడుస్తుందన్నారు. నేను ఆ పార్టీ లో ఉండొద్దు అని వైసిపి నాయకులే కోరుకున్నారని ఆయన వ్యాఖ్యలు చేసారు. ఒంగోలు ఎంపి సీట్ వ్యవహారం లో నేను చెప్పిన మాగుంట కు టికెట్ ఇవ్వకుండా చెవిరెడ్డి కి ఇచ్చారని మండిపడ్డారు. ఆ సీటు తనకు కూడా రాకుండా అడ్డుకున్నారన్నారు.

నా పై సొంత పార్టీ నాయకులే అసత్య ప్రచారాలు చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలను గత కొద్ది రోజుల నుంచి నేను వ్యతిరేకిస్తున్నానని తెలిపారు. ఆ నిర్ణయాలకు కొద్ది రోజుల నుంచి దూరంగా ఉంటున్నానని ఈరోజు పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నానన్నారు. వైసీపీలో అవమానం జరగడంతోనే పార్టీకి ఈరోజు రాజీనామా చేశానని స్పష్టం చేసారు. ప్రభుత్వం ఉన్నప్పుడు తప్పుడు నిర్ణయాలు జరుగుతున్నాయని కొన్ని విషయాలు చెప్పాను వాటిని నెగిటివ్ గా తీసుకున్నారని అసహనం వ్యక్తం చేసారు.

పార్టీలో నాకు జరిగిన అవమానాలు అన్ని విషయాలు రేపు ప్రెస్ మీట్ పెట్టి వెల్లడిస్తాను అంటూ బాంబు పేల్చారు. రేపు మీడియా సమావేశంలో బాలినేని ఏం మాట్లాడతారో అనే ఆందోళన వైసీపీ నేతల్లో నెలకొంది. బాలినేని జగన్ లక్ష్యంగా ఈవీఏంలపై కొన్ని వ్యాఖ్యలు చేసారు. ఇప్పుడు ఏమైనా మాట్లాడతారా అనే దానిపై ఆందోళన నెలకొంది. ఇక ఒంగోలులో మాజీ మంత్రి బాలినేనికి మద్దతుగా బాణాసంచా కాల్సిన జనసేన కార్యకర్తలునేడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో బాలినేని భేటి కానుండటంతో సంబరాలు చేసుకున్నారు.

జనసేన బలోపేతం కోసం పార్టీలోకి వస్తున్న బాలినేనికి స్వాగతంపలుకుతున్నామంటున్నారు. ఇక బాలినేని రాకతో ప్రకాశం జిల్లాలో వైసీపీ దాదాపుగా ఇబ్బంది పడినట్టే. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో ఆ పార్టీకి బాలినేని పెద్ద దిక్కుగా ఉన్నారు. ఇక వైవీ సుబ్బారెడ్డి ఉన్నా కూడా ఆయనకు ప్రజల్లో అంతగా ఆదరణ లేదనే మాట వినపడుతోంది. బాలినేని రాజీనామా చేయకుండా ఉండేందుకు వైసీపీ విశ్వ ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాలేదు.

# ఫస్ట్ సీక్వెల్ లో ఐపీఎస్ లే..

**సెకండ్ సీక్వెల్లో తెర వెనుక హీరోలు.!**
**-ఇక అరెస్టులే క్లైమాక్స్.. టెన్షన్ టెన్షన్.**
**-తెరమీదకు తాడేపల్లి దర్బార్**
**సంచాలకుడే వ్యూహకర్తగా ఆధారాలు.**
**-త్వరలో ఫైవ్ మెన్ పోలీస్ టీమ్ సహా అరెస్ట్.**
**-పేపర్ల తయారీలో ప్రభుత్వం బిజీ బిజీ.**





ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 18: సినీ నటి కాదంబరి కేసులో రాజకీయ చదరంగం క్షణ క్షణం నరాలు తెగే ఉత్కంఠతను రేపుతోంది. ఈ గేమ్ లో ఐపీఎస్ లే భటులుగా మరో రాజకీయ నేత మంత్రి పాత్రలో కనిపిస్తుంటే.. వీరిని కోర్టు బోను ఎక్కించేందుకు పోలీసు గుర్రాన్ని ప్రయోగించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఊపిరి బిగపట్టే రీతిలో.. ఈ గేమ్ ఫలితంపై జనం ఎదురు చూస్తున్నారు. సినీ కాదంబరి జత్వానీ వ్యవహారం.. రోజు రోజుకూ మలుపులు తిరుగుతున్నాయి. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన అధికారుల వాంగ్మూలంతో.. తాడేపల్లి ప్యాలెస్ లో మంత్రాంగ కర్త మెడకు కేసు ఉచ్చు బిగుస్తోంది. నిజానికి ఈ ఎన్నికల్లో రాజకీయ కూటమి అధికారంలోకి రాగానే ఫలానా అంతరంగీకుడి పని ఖతం అని జనంలో ఓ అభిప్రాయం వ్యక్తమైంది. ఎట్టి పరిస్థితిలోనూ ఈ రాజకీయ మంత్రాంకర్తకు జైలు కూడు తినిపించటం ఖాయమని ప్రజలే జాతకం చెప్పారు. ఇప్పుడు జనం జోస్యం నిజం కాబోతోందా? ఏమో? పోలీసుల సలాంగురిపై ప్రారంభమైన ఈ రాజకీయ చర్చాంశంతో ఏపీలో జనం జట్టు పీక్కుంటోంది.

ఏపీ పోలీసులు, మహారాష్ట్ర పోలీసులపై రాజకీయ నేతలు.. పారిశ్రామికవేత్తల కట్టప్ప ప్రయోగం ఫలిస్తుందా? వికటిస్తుందా? అనే విషయాన్ని పక్కన పెడితే.. ఏపీలో పొలిటికల్ చెస్ గా మారిపోయింది. రాజకీయ ప్రత్యర్థులను జైళ్ల పాలు చేసే వ్యూహంలో ఇక్కడి అధికార పార్టీలకు పోలీసన్నలే పావులుగా మారారు. ఇదీ జనం భావన. ప్రత్యర్థి రాజకీయ పార్టీలో చెలరేగిన నేత మెడకు కేసుల ఉరి బిగించటమే అధికార పార్టీ ఎత్తుగడ అని అందరూ గుర్తించారు. ఇక 220 రోజుల కిందట అంటే జనవరి 31న సినీ నటి డాక్టర్ కాదంబరి కేసు వ్యవహారంలో... ప్రస్తుతం పొలిటికల్ పోలీస్ సినిమాగా మారింది. ఏడు నెలల పాటు ఈ ఫస్ట్ సీక్వెల్ అంతంగా ఆకట్టుకోలేదు. ఈ సీక్వెల్ లో కాదంబరి నిందితురాలు. గుట్టు చప్పుడు కాకుండా ముంబై, కొండపల్లి వీటీపీఎస్ గెస్ట్ హౌస్, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లోనే స్క్రీన్ ప్లే గుట్టుచప్పుడు కాకుండా సాగింది. ఇక తెరమీదకు వచ్చిన రెండో సీక్వెల్ లో కాందంబరీ ఫైర్ బ్రాంబ్ అవతారంలో కనిస్తోంది. త్రీ ఐపీఎస్ సహా.. ఫైవ్ మెన్ పోలీస్ టీమ్ కి ముచ్చమటలు పడుతున్నాయి. తాజాగా తాడేపల్లి దర్బార్ నిలయ మంత్రాంగ కర్త కూడా తెరమీదకు వచ్చారు. ఆయన్ని పోలీస్ వ్యాన్ ఎక్కించే ఆధారాల వేటలో ప్రభుత్వం నిమగ్నమైంది. ఒకటి నిజం.. ముగ్గురు ఐపీఎస్ లతో పాటు మాజీ సీఎం అంతరంగీకుడ్ని కూడా అరెస్ట్ చేయటం ఖాయమని జనం ఓ నిర్ధారణకు వచ్చేశారు. ఇందుకు ఒక్కొక్క ఆధారం తెరమీదకు వస్తోంది. పోలీసు ఉన్నతాధికారుల విచారణ నివేదిక ప్రకారం.. ఓ జూనియర్ ఐపీఎస్ ఆఫీసర్ అసలు కథ కుండ పగలకొట్టేశారు. జనవరి 31న తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. సీపీ, డీసీపీ ఇద్దరూ దర్బారు కు వెళ్లారు. అక్కడ నిఘా అధికారి సిద్ధంగా ఉన్నారు. ముంబైలో ఓ యాక్టర్ ఉంది. వెంటనే తీసుకు వచ్చి సంగతి తేల్చాలి. ఇందుకు ఓ నాయకుడిని మీకు ఇస్తాం. గుట్టు చప్పుడు కాకుండా ఈ టాస్క్ పూర్తి చేయాలి, అని ఈ ముగ్గురు త్రిమూర్తులను ఆ నాయకుడు ఆదేశించారు. కేసు చేధన బాధ్యతను డీసీపీకి అప్పగించారు. ఐతే, ఈ అక్రమ వ్యవహారాన్ని మూడో కంటికి తెలిక కూదనుకున్నారు. కానీ ప్రతి ప్లాన్ లోనూ చట్టం ఉచ్చులో బిగుసుకున్నారు. ఈ వ్యవహారం వెలుగు చూడటంతో.. అధికార పార్టీకి కాదంబరి బ్రహ్మాస్త్రం చేతికి వచ్చింది. ఇక తాడేపల్లి దర్బారులో ఏక పక్ష సంచాలకుడికి ఉచ్చు బిగిసింది. మరో వారం రోజుల్లో త్రీ ఐపీఎస్ ఫైవ్ మెన్ పోలీస్ టీమ్ సహా .. మాజీ సీఎం అంతరంగీకుడిని అరెస్టు చేయటానికి రంగం సిద్ధమవుతోంద. ఇప్పటికే ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్ ను అష్ట దిగ్బంధనం చేశారు. ఇతర దేశాలకు పారిపోకుండా కళ్లెం చేశారు. అదే ఈ కేసులో ఇప్పటి వరకూ పోలీసులను నిందితులుగా చేర్చలేదు. రెండు మూడు రోజుల్లో మరో ఆరుగురు పేర్లు జత చేయటానికి కసరత్తులు జరుగుతున్నాయి. ఈ కేసులో నమోదు చేసిన ఐపీసీ సెక్షన్ ల్లో 354 కూడా ఉంది. ఈ ప్రకారం మహిళపై అత్యాచార యత్నం కేసు నమోదు అయింది. అంటే ఈ కేసులో నిందితులను అరెస్టు చేస్తే.. కనీసం మూడు నెలలు బెయిల్ రాదు. అంటే 90 రోజులు సెంట్రల్ జైలులో గడపక తప్పదు. ఎనీ హౌ.. ఈ పొలిటికల్ పోలీస్ స్వీకెల్ లో అరెస్టు పర్వమే క్లైమాక్స్ సీన్ అవుతుంది. ఆ తరువాత బంతి కోర్టుకు చేరుతుంది.

# వాస్తవాలు మాట్లాడితే ఉగ్రవాది అంటారా?

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో షర్మిల, మస్తాన్ వలి, జేడీ శీలం, కొలనుకొండ శివాజి తదితరులు పాల్గొన్నారు. 'మోదీ కేడీ, మోదీ కిలాడి' అంటూ ఈ సందర్భంగా వీరు నినాదాలు చేశారు. షర్మిల మాట్లాడుతూ... రాహుల్ గాంధీపై బీజేపీ, శివసేన నేతల వ్యాఖ్యలను ఖండిస్తున్నానని చెప్పారు. రాహుల్ గాంధీ వాస్తవాలు మాట్లాడితే టెర్రరిస్ట్ అంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని... ఉగ్రవాదులకు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ బలయ్యారని చెప్పారు. బీజేపీ, శివసేన మతతత్వ పార్టీలని... ఆ పార్టీల నేతలు మతం మంటలు రేపి అందులో చలి కాచుకుంటారని విమర్శించారు. రాహుల్ అడిగిన ప్రశ్నలను సమాధానాలు చెప్పే ధైర్యం బీజేపీకి ఉందా? అని ప్రశ్నించారు.

# చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం సంతోషంగా ఉంది.!

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పింఛన్లను పెంచి చూపించామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు దార్శనికుడు, అనునిత్యం ఆశ్చర్యపరుస్తూనే ఉంటారన్నారు. ఆయనకు ఉన్న జ్ఞానాన్ని, ఓపికని చూసి ఆశ్చర్యం కలుగుతుందన్నారు. సంక్షేమంలో తిరుగులేని చరిత్ర సృష్టించామని పవన్? వెల్లడించారు.గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సరైన సమయానికి వచ్చేవి కావు. ప్రస్తుతం ఒకటో తేదీనే అకౌంట్లలోకి జీతం పడుతుందని గుర్తు చేటశారు. అలాగే నిర్జీవమవుతున్న పంచాయతీలకు సీఎం రూ.1,452 కోట్లు ఇచ్చి జీవం పోశారని తెలిపారు. అన్న క్యాంటీన్ల వల్ల పేదలు, కార్మికులకు ఎంతో లాభం జరుగుతుందని తెలిపారు. ఎంతో మంది కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్లను ఎలా మూసివేయాలనిపించిందని గత ప్రభుత్వాన్ని నిలదీశారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించి కార్మికుల క్షుద్బాధను సీఎం తీర్చారని కొనియాడారు. అదేవిధంగా ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేయాలని చాలామంది సూచించారు, ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసి పేదల భూములను రక్షించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతుగా వస్తే నన్ను చాలా ఇబ్బంది పెట్టారన్నారు. 6 నెలల్లో ప్రభుత్వం మారబోతుందని గతంలోనే అధికారులకు చెప్పానని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే లక్ష్యంతోనే కలిసి పని చేశామని గుర్తు చేశారు. కూటని నేతల సమష్టి కృషితోనే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచామని తెలిపారు. చంద్రబాబుకు భయం లేదు, ఆయన్ని ఎన్ని అవమానాలకు గురి చేసినా అధైర్యపడలేదని కొనియాడారు. రాజకీయాల్లో అవమానాలు ఉంటాయి, భరిస్తూ ముందుకెళ్లాలని చెప్పారు. చంద్రబాబును జైలులో ఉంచినప్పుడు షూటింగ్ చేయలేకపోయానని పవన్ కల్యాణ్ తెలిపారు.

# ముంబయి నటి కేసులో లోతైన విచారణ.!

(మొదటి పేజీ తరువాయి)

ఏలూరులో మీడియాతో ఆయన మాట్లాడుతూ. పోలీసుశాఖలో మౌలిక వసతులు పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పోలీసులు ధైర్యంగా పని చేసేలా సంసిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఎస్‌హెచ్‌వోలకు ఇన్వెస్టిగేషన్ ఛార్జీలు రాలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసా కల్పించారు. లైంగిక దాడుల నివారణకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలకు వాటి గురించి తెలియజేయడానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని పునరుద్ఘాటించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం19 సెప్టెంబర్ 2024

# ఇష్టానుసారంగా తిప్పపై అక్రమ మట్టి తవ్వకాలు

**-మట్టి లోడుతో వెళుతున్న టిప్పర్లు - భయాందోళనలో గ్రామస్తులు.**

**-అక్రమ మట్టిని అడ్డుకునే వారు లేరా...?**





ఆంధ్ర ప్రగతి రుద్రవరం సెప్టెంబర్ 18: రుద్రవరం మండలంలోని టి లింగం దిన్నె పొలిమేరలోని తిప్పపై ఇష్టానుసారంగా అక్రమ మట్టితో కాలు కొనసాగిస్తున్నారు. మట్టిలోడుతో టిప్పర్లు వెళుతున్నాడంతో ఎప్పుడు ఏం జరుగుతుందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ అక్రమ మట్టితో ఒకరు అడ్డుకునే వారు లేరా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని టీ లింగందిన్నె పొలిమేరలో గల రెవిన్యూ తిప్ప పై కొందరు వ్యక్తులు అధికార బలంతో ఇష్టానుసారంగా టిప్పర్లు ట్రాక్టర్లతో అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్నారు. మట్టి అక్రమ రవాణాను నియంత్రించాల్సిన రెవెన్యూ అధికారులు చూసీచూడనట్టు వివరిస్తున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బుధవారం తిప్ప నుండి ఆళ్లగడ్డ తదితర ప్రాంతాలకు ఎర్రమట్టిని ట్రాక్టర్లు టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలించారు. అక్రమ మట్టి రవాణా రెవిన్యూ అధికారులకు తెలిసి జరుగుతుందా తెలియకుండా జరుగుతుందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు టిప్పర్లు గ్రామాలలో వేయగలచడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ మట్టి రవాణాకు అడ్డుకట్ట వేసి భయాందోళన గురవుతున్న ప్రజలను శాంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఎన్ఎండి ఫిరోజ్ కి 27వేల చెక్కును అందజేసిన ఇక్రా స్కూల్ కరస్పాండెంట్ అశ్వక్ అహ్మద్




ఆంధ్రప్రగతి నంద్యాల సెప్టెంబర్ 18: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల ఇక్రా స్కూల్ కరస్పాండెంట్ అశ్వక్ అహ్మద్ , అధ్యాపక బృందం మరియు ఇక్రా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు కలిసి కలెక్ట్ చేసిన 27,000 రూపాయలను చెక్కు రూపంలో విజయవాడ వరద బాధితులకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 27,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 18:** నంద్యాల పట్టణంలోని నూనెపల్లె 29వ వార్డు టిడిపి ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగిన సత్యనారాయణ వ్రతం కార్యక్రమం మరియు మంజుల సుబ్బరాయుడు మనవరాలు జశ్విత సుధా 3 వ పుట్టినరోజు వేడుకలు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ సత్యనారాయణ స్వామి అందరిని చల్లగా చూడాలని వారి ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం 29వ వార్డు టిడిపి ఇంచార్జ్ మంజుల సుబ్బరాయుడు మనవరాలు జశ్విత సుధా మూడవ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వాకా శివశంకర్ యాదవ్ మిద్దె ఉసేని , సంపంగి రామకృష్ణ సంపంగి జయకృష్ణ వడ్డె జనార్ధన్ నూనెపల్లె జేపీ గుద్దేటి వెంకటేశ్వర్లు బ్యాంకు తిమ్మయ్య నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి

**-సామాజిక కార్యకర్త**
**డోన్ పి.మహమ్మద్ రఫి**



ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 18: డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆద్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ గరికపాటి మల్లవదాని జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.శ్రీ గరికపాటి మల్లావధాని సెప్టెంబరు 18, 1899 కొవ్వూరులో సీతారామయ్య, వెంకటసుబ్బమ్మ దంపతులకు జన్మించాడు.మన దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, సంస్కృతాంధ్ర పండితుడు. ఆయన జాతీయోద్యమంలో మహాత్మాగాంధీ స్ఫూర్తితో పాల్గొన్నాడు. ఆయన కవిగా పదుల సంఖ్యలో పుస్తకాలను రచించారు.ఆయన చదువు మానుకొని సహాయ నిరాకరణోద్యమంలో చేరి గ్రామ గ్రామానికీ పోయి జాతీయగీతాలు రాసి, పాడి, బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉపన్యాసాలిచ్చి జనాన్ని మేలుకొలిపాడు.1930 లో గాంధీ పిలుపు విని ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలు కెళ్ళాడు.1947 లో సర్ సి.ఆర్.రెడ్డి కాలేజీలో తెలుగుపండితులుగా చేరి పెక్కుమంది శిష్య ప్రశిష్యులను సంపాదించి విశిష్ట భాషా సేవ ఒనర్చినాడు. గరికపాటి మల్లావధాని జనవరి 5, 1985 స్వర్గస్తులైనారు.ఇటువంటి మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణ మొక్కలను నాటుకొని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి.**

**-ఏ పి ఎం పుణ్యవతి.**



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల,సెప్టెంబర్18: మండలం కేంద్రంలోని స్థానిక ఎంఎంఎస్ ఆఫీస్ ఆవరణంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలలో భాగంగా మండల సీసీ ,వివోఏ ల తో కలసి ఏపీఎం పుణ్యవతి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణంలో మొక్కలను నాటికని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. వివిధ రకాల సీజనల్ వ్యాధుల నుండి రక్షించుకోవాలని అన్నారు, ప్రతి మహిళ తన ఇంటి ఆవరణలో బాధ్యతగా పరీ శుభ్రంగా ఉంచుకోవాలని, సూచించారు. ఈ కార్యక్ర మంలో సీసీలు రామచంద్రు డు, శ్రీనివాసులు, మహేశ్వరి, అకౌంటెంట్ ప్రసాదు, బాలకృష్ణ, మండలంలోని వివోఏలు పాల్గొన్నారు.

## రామకృష్ణ కళాశాలలో ఉమెన్ సేఫ్టీ పై అవగాహనకార్యక్రమం





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 18: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం సిబ్బంది మరియు నంద్యాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని రామకృష్ణ పిజి కళాశాల నందు ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల మరియు హ్యూమన్ ట్రాఫికింగ్, మహిళలపై మరియు చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. సైబర్ నేరాలపై ఉదాహరణగా వివరిస్తూ ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్ ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్ లను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం , ఆన్లైన్లో జాబ్స్ ద్వారా, వర్క్ ఫ్రం హోం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కావున మీరు జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని త్వరగా డబ్బు సంపాదించుకోవాలనే అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులకు మీ యొక్క బ్యాంక్ వివరాలు కానీ ఓటీపీ కానీ సీసీవీ నంబర్స్ గాని పాస్వర్డ్ గానీ తెలియజేయకూడదని కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామకృష్ణ పిజి కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రావ్ తో పాటు సైబర్ సెల్ నంద్యాల సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 18: శిశు గృహంలోని పిల్లల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్త్రీ శిషు సంక్షేమ అధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణం పొన్నాపురం కాలనీలోని మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక దత్తత కేంద్రం (జిల్లా బాలల సంరక్షణ విభాగం)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నిరాశ్రయులైన పిల్లల సంరక్షణకు ఏర్పాటు చేసిన శిశు కేంద్రంలోని పిల్లలను ప్రేమతో కూడిన కుటుంబ వాతావరణం కల్పించేలా పెంచాలన్నారు. కేంద్రంలో వున్న ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వన్ స్టాప్ సెంటర్, శిశుగృహ కేంద్రాలను పరిశీలించి పిల్లలకు కల్పిస్తున్న వసతుల గురించి కార్యాలయం సూపరింటెంట్ శమంతకమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి స్వప్న ప్రియదర్శిలను అడిగి తెలుసుకున్నారు. శిశు గృహంలో పిల్లలకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పిస్తానని కలెక్టర్ తెలిపారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎన్ఎండి ఫిరోజ్ కి 50వేల చెక్కును అందజేసిన సర్వజ్ఞ స్కూల్ , సరస్వతి విద్యా మందిర్ కరస్పాండెంట్లు




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ సెప్టెంబర్ 18:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల సర్వజ్ఞ స్కూల్ , సరస్వతి విద్యా మందిర్ కరస్పాండెంట్ జి నాగభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 50,000 రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితులకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 50,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ బి భాస్కర్ నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ టౌన్ ప్రెసిడెంట్ బాల మద్దిలేటి అశ్వక్ అహ్మదు దశరథ రామిరెడ్డి నెరవాటి రోహిత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆచరణ సాధ్యం కాదు...



● కేంద్రంపై ఖర్గే, అసదుద్దీన్ విమర్శలు

● ఒకేసారి ఎన్నికల విధానం ఆచరణీయం కాదన్న మల్లికార్జున ఖర్గే

● ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని వ్యాఖ్య

**న్యూఢిలీ** ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 18 : మోదీ, అమిత్ షాలకు మినహా ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదన్న ఎంఐఎం చీఫ్'వన్ నేషన్ వన్ ఎలక్షన్' విధానం ఆచరణ సాధ్యంకాదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఇది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని ఖర్గే అభివర్ణించారు. "ఇది జరగదు. ఈ విధానాన్ని ప్రజలు ఆమోదించరు" అని ఆయన అన్నారు. వచ్చే నెలలో జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదినకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందంటూ కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా ప్రతిపాదిత ఎన్నికల విధానాన్ని కాంగ్రెస్‌తో సహా మొత్తం 15 విపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి.

వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా వ్యతిరేకించారు. సమస్యను సృష్టించడానికి 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ఒక మార్గమని, అందుకే ఈ విధానాన్ని తాను స్థిరంగా వ్యతిరేకిస్తున్నానని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ప్రాథమిక అంశాలైన ఫెడరలిజం, ప్రజాస్వామ్యాలను ఈ విధానం నాశనం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

మోదీ, అమిత్ షాలకు మినహా ఎవరికీ బహుళ ఎన్నికల విధానం సమస్య కాదని అన్నారు. మునిసిపల్, స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం వారికి ఉందని, అందుకే వారికి ఏకకాల ఎన్నికలు అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో తరచుగా, నిర్దిష్ట కాలాలలో జరిగే ఎన్నికలు ప్రజాస్వామ్యంలో జవాబుదారీతనాన్ని మెరుగుపరుస్తాయని అసదుద్దీన్ ఒవైసీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి

## అమల్లోకి ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభం

న్యూఢిలీఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 18 : పిల్లల కోసం బడ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్యను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం ప్రారంభించారు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారు ఈ పెన్షన్ ఖాతాను వినియోగించుకోవచ్చు.

ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను ఆన్‌లైన్‌లో లేదా బ్యాంక్ శాఖను లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాలో కనీసం రూ.1000 మదుపు చేయొచ్చు. ఎన్‌పీఎస్ విత్‌డ్రాలకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు.




భవిష్యత్‌లో మంచి ప్రతిఫలం అందుకోవాలనుకునేవారు ఎన్‌పీఎస్ ఖాతాను ఎంచుకోవచ్చని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎంపిక చేసుకున్నారని, వారి మదుపు విలువ రూ.13 లక్షల కోట్లుగా ఉందని పేర్కొన్నారు. ఎన్‌పీఎస్‌లో పెట్టుబడులు ఈక్విటీలో 14 శాతం, కార్పొరేట్ డెట్‌లో 9.1 శాతం, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8 శాతం చొప్పున ప్రతిఫలం ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎన్‌పీఎస్ ఖాతాకు వాత్సల్య అదనం. చిన్నారుల పేరు మీద ఎవరైనా ఖాతా తెరిస్తే వారికి 18 ఏళ్లు వచ్చాక సాధారణ ఖాతాగా మారుతుంది. ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రారంభించాయి. పథకం ప్రారంభం సందర్భంగా ఐసీఐసీఐ బ్యాంక్ కొందరు చిన్నారుల పేరు మీద వాత్సల్య ఖాతాలను ప్రారంభించింది. తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వాత్సల్య స్కీమ్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేపడతామని ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు మద్దిరాల ఈ సందర్భంగా తెలిపారు.

# 100 రోజుల పాలన.. ఇది మంచి ప్రభుత్వం..!

(మొదటి పేజి తరువాయి)

'వైసీపీ పాలనలో రాష్ట్రంలో భయంకర పరిస్థితులు నెలకొన్నాయి. నన్ను అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. పరామర్శకు పవన్ కళ్యాణ్ రాకుండా బుక్ చేసుకున్న విమానాన్ని రద్దు చేశారు. రోడ్డు మార్గాన వస్తుంటే నందిగామలో అడ్డుకోవడంతో రోడ్డుపై పడుకుని ధర్నా చేశారు. సాధారణంగా షూటింగ్ లో చేయాల్సినవి...నిజ జీవితంలో కూడా చేసి పోరాట యోధునిగా పవన్ కళ్యాణ్ నిలిచారు. రాజకీయాల్లోకి పవన్ ఒక ఆశయంతో వచ్చారు. 2014లో టీడీపీ, బీజేపీ పొత్తుపెట్టుకున్న సమయంలో ఓట్లు చీలకుండా ఉండేందుకు పోటీ చేయకుండా అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. రాజమండ్రి జైల్లో నన్ను కలిసి వచ్చిన అనంతరం రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. ప్రజలు గెలవాలి...రాష్ట్రాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించుకున్నాం. సీట్లు సర్దుబాటుతో పాటు ఇతర అంశాల్లో కూడా ఎక్కడా చిన్న సమస్య రాకుండా చూసుకున్నాం. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఆలోచించాం. మోదీ 3వ సారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకుంది. కేంద్రంలో మనం అనుకున్న ప్రభుత్వం రాకుండా ఉంటే వెంటిలైటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కష్టంగా ఉండేది.' అని చంద్రబాబు అన్నారు.

'వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఎన్నో అవకతవకలకు పాల్పడింది. ఖర్చు పెట్టిన డబ్బుకు లెక్కలు చూపలేదు. కేంద్రం ఇచ్చిన నిధులను దారి మళ్లించారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నాం. మనల్ని ప్రజలు గెలిపించారు...చాలా ఆశలు పెట్టుకున్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్లు సాధించడం నా రాజకీయ జీవిత చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. 1994లో కూడా ఇంత మెజారిటీ రాలేదు. మూడు పార్టీలు అనుసరించిన విధానమే ఈ ఘన విజయానికి కారణం. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ వారు మెచ్చుకునేలా మన నడవడిక ఉండాలి. మూడు పార్టీలలో విభిన్న ఆలోచనలు ఉన్నా రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం. ఈ కలయిక శాశ్వతంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా. 100 రోజుల పాలనలో మన ప్రభుత్వం ఏం చేసింది. ఏం చేయబోతోందో కూడా ప్రజలకు వివరించాలి. కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలి. మన ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కలిగించాలి.' అని చంద్రబాబు అన్నారు.'నరేంద్ర మోదీ 3వ సారి పీఎం అయ్యి ధృడమైన సంకల్పంతో వికసిత్ భారత్-2047తో ముందుకు వెళు తున్నారు. వరల్డ్ క్లాస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఉద్యోగాలు, ఇతర మార్పులు తీసుకొస్తున్నారు. వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ కింద వైద్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మన రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి రాబోయే 3 ఏళ్లలో రూ.58 వేల కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్రం ప్రణాళిక సిద్ధం చేసింది. మీ నియోజకవర్గాల పరిధిలో జాతీయ రహదారులను ఫాస్ట్ ట్రాక్ లో పెట్టుకునేలా మీరు కృషి చేయాలి. జల్ జీవన్ మిషన్



పథకానికి కేంద్రం 50 శాతం నిధులు ఇస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రం ఇచ్చే డబ్బులు సరిగా ఖర్చు చేయకుండా పథకాన్ని రాష్ట్రంలో నిర్వీర్యం చేసింది. దీనిపై మళ్లీ కేంద్రాన్ని ఒప్పించి జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి ద్వారా సురక్షిత నీళ్లు అందిస్తాం.' అని హామీ ఇచ్చారు.

'స్థానిక సంస్థలకు గతంలో రూ.990 కోట్ల నిధులను ఆర్థిక సంఘం ఇవ్వలేదు... వాటిని కూడా మన ప్రభుత్వం వచ్చాక మంజూరు చేసింది. మరో రూ.1100 కోట్లు కేంద్రం నుండి మ్యాచింగ్ గ్రాంట్ గా వచ్చాయి. మరో రూ.2 వేల కోట్లను కేంద్రం అందిస్తుంది. ఉపాధి హామీ పనిదినాలను ఆమోదించేందుకు రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు పెట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఈ ఆలోచన రావడం అద్భుతం. రూ.4,500 కోట్ల పనులకు గ్రామ సభల ద్వారా ఆమోదం కూడా తెలపడం ఒక చరిత్ర. ఇటువంటి కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదు...అందుకే వరల్డ్ రికార్డు లభించింది. గ్రామాల్లో రోడ్ల కనెక్టివిటీ కోసం కేంద్రం రూ.49 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. రైల్వే లైన్లకు కూడా కేంద్రం నిధులు కేటాయిస్తోంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు గత ప్రభుత్వం స్థలం ఇవ్వలేదు. దీంతో జోన్ కార్యాలయం ఏర్పాటు కాలేదు. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అవసరమైన భూమి ఇచ్చింది. త్వరలోనే రైల్వే జోన్ కు శంకుస్థాపన చేస్తామని కేంద్రం తెలిపింది. భారత ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ మీద ఫోకస్ పెట్టింది.' అని సీఎం వివరించారు.

'సీఎంగా బాధ్యతలు చేపట్టిన నాడు 5 ప్రధాన హామీల అమలుపై సంతకం చేశాను. 16,347 ఉద్యోగాలతో డీఎస్సీకి నిర్వహణకు శ్రీకారం చుట్టాం. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే దిశగా ముందుకు వెళ్తాం. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్లలో వెయ్యి మాత్రమే పెంచింది. కానీ మనం ఒకేసారి వెయ్యి పెంచి ఏప్రిల్, మే, జూన్ నెల బకాయిలు కూడా ఇచ్చాం. వాలంటీర్లు లేకుండా పింఛన్లు ఇవ్వలేరని ప్రచారం చేశారు. సచివాలయాల చుట్టూ వృద్ధులను తిప్పి 35 మంది ప్రాణాలు తీశారు. కూటమి ప్రభుత్వం రాగానే వాలంటీర్లు లేకుండా ప్రభుత్వ యంత్రాంగంతో ఒకే రోజున పింఛన్లు పంపిణీ చేశాం. ప్రతి నెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. ఉద్యోగులు గత ఐదేళ్లలో ఏనాడూ మొదటి తేదీన జీతం తీసుకోలేదు. కానీ మన ప్రభుత్వం వచ్చాక ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నాం. మనం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా రద్దు చేశాం.ఇదొక భయంకరమైన చట్టం. సొంత మనుషుల్ని పెట్టుకుని రికార్డులు రాయడానికి గత పాలకులు చట్టం తెచ్చుకున్నారు. కోర్టుకు కూడా వెళ్లే అవకాశం లేకుండా చట్టం చేశారు. అందుకే అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులను కాపాడాం. రికార్డులను గత ప్రభుత్వం తారుమారు చేసి కొన్ని లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్ చేసి దోచుకున్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాలు తగలబెట్టారు. తప్పులు చేసిన వారు ఎవరూ తప్పించుకోలేరు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదల పొట్టగొట్టారు. అందుకే నాలుగవ సంతకంలో భాగంగా 100 క్యాంటీన్లు ఏర్పాటు చేశాం...వాటిని త్వరలోనే 203కు పెంచుతాం. నైపుణ్య గణన చేస్తే బావుంటుందని పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో దేశంలోనే మొదటిసారిగా నైపుణ్య గణన చేపట్టబోతున్నాం.' అని ప్రకటించారు.

'ఐదేళ్ల విధ్వంసాన్ని ప్రజల ముందు పెట్టేందుకు 7 శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు పరిస్థితులను వివరించాం. వాలంటీర్ల పదవీ కాలం యేడాది ముందే అయిపోయింది. వాలంటీర్ల గురించి మాట్లాడే వ్యక్తి వాళ్లను రెన్యువల్ ఎందుకు చేయలేదు.? కొంతమందితో రాజీనామాలు చేయించారు. మిగతా వాళ్లవి కాల పరమితి అయిపోయింది. 4 లక్షల మందితో నెలకు రూ.200 చొప్పున సాక్షి పత్రిక కొనుగోల చేయించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇది ఎక్కడా జరగలేదు. ఆ పేపర్లో వేసే అసత్యాలు, అబద్ధాలను వాలంటీర్ల ద్వారా ఇంటింటికి ప్రచారం చేశారు. తప్పుడు ప్రచారం ఎంత చేసినా, ఏదో ఒక విధంగా మభ్యపెట్టాలని చూసినా ప్రజలకు వాస్తవాలు తెలిస్తాయి. 151 సీట్లు వచ్చాయని విర్రవీగిని వారికి 11 సీట్లు వచ్చేలా చేశారంటే అదే ప్రజాస్వామ్య రహస్యం. ఉచిత ఇసుకను కూడా అమలు చేస్తున్నాం. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన ఇసుక అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి వాటిపై ఇప్పుడు విచారణ చేస్తున్నాం. గతంలో వారు చేసిన తప్పులు మనం చేయకూడదు. అందరినీ కోరుతున్నాం.మీ నియోజకవర్గాల్లో నాయకులు జోక్యం చేసుకోకుండా ప్రజలకు ఇసుకను చేర్చగలిగితే మన గెలుపునకు దోహదం చేస్తుంది.

త్వరలోనే నామినేటెడ్ పోస్టులు కూడా భర్తీ చేస్తాం. గుజరాత్ లో స్థిరప్రభుత్వం కొనసాగడం వల్ల అభివృద్ధి చెందింది. 175కు 175 సీట్లు మనమే గెలుస్తాం. 40 ఏళ్లు మనమే అధికారంలో ఉంటామని చెప్పం. స్థిరమైన ప్రభుత్వం వల్ల అభివృద్ధి చేసుకోగలుగుతాం. త్వరలోనే జిల్లాలకు ఇంఛార్జ్ మంత్రులను నియమిస్తాం. జిల్లాల వారీగా మూడు పార్టీల అధ్యక్షులు సమన్వయంతో పని చేయాలి. తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా రాబోతున్నాయి...త్వరలోనే అభ్యర్థులను ప్రకటిస్తాం. ప్రతి ఇంటికీ ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలు చేరవేయాలి.' అని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.

# జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.!

### -ఏపీ కి కేంద్రం అన్నివిధాలా అండగా ఉంటుంది- పురందేశ్వరి.




అమరావతిఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 18 : ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం నెరవేర్చిన హామీలను ప్రజల్లోకి సోషల్ మీడియా, ద్వారా మరింతగా తీసుకువెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి అన్నారు. ఒక పక్క సంక్షేమం, మరో పక్క అభివృద్ధిని కావాలని ఉద్దేశంతో ఎన్డీఏ కూటమిని గెలిపించారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైఎస్సార్?సీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలు, అక్రమాలు ప్రజలకు గుర్తు చేస్తూ మనం ప్రజలకు ఏం చేస్తున్నామో తెలియజేస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. గడిచిన 100 రోజులు ఆర్థిక శాఖ ఏ విధంగా బలోపేతం చేయాలో సీఎం చంద్రబాబు 100 రోజులు నుంచి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.కేంద్రం కూడా రాష్ట్రానికి సహకరించడానికి అన్ని విధాలా ముందుకు వస్తుందని పురంధేశ్వరి స్పష్టం చేసారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశం జరిగింది. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్?లో సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సహా కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతున్నందున చేపట్టాల్సిన కార్యక్రమాలపై భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 20 నుంచి 26 వరకు ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లి 100 రోజుల పాలనను వివరించేలా కార్యాచరణ రూపొందించారు.


# జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం

### ఎంఐఎం నేత అసదుద్దీన్ ప్రకటన



హైదరాబాద్ ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 18: జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను మంత్రి వర్గం ఆమోదించిన నేపథ్యంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విధానం ఇది ఫెడరలిజాన్ని నాశనం చేస్తుందని ఆరోపించారు.రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంలో భాగమైన ప్రజాస్వామ్యాన్ని ఇది రాజీ చేస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ, అమిత్ షాకు తప్ప.. ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదని పేర్కొన్నారు. ఈ అంశంపై మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలపై కేంద్ర మంత్రివర్గం ఆమోదం నేపథ్యంలో మనకు ఏకకాల ఎన్నికలు అవసరం కాదని తేల్చిచెప్పారు. తరచుగా ఆవర్తన ఎన్నికలు ప్రజాస్వామ్య జవాబుదారీతనాన్ని మెరుగుపరుస్తాయని ఓవైసీ పేర్కొన్నారు.

# కరోనాలో కొత్త వేరియంట్... 27 దేశాలకు వ్యాప్తి



అమరావతిఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 18 : యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి ఇప్పటికీ ఉనికిని చాటుకుంటూనే ఉంది. కోవిడ్-19 వైరస్ ఆ తర్వాత అనేక విధాలుగా రూపాంతరం చెంది, వేరియంట్లు, సబ్ వేరియంట్లుగా వ్యాపిస్తోంది. తాజాగా, కరోనాలో మరో కొత్త వేరియంట్ కలకలం సృష్టిస్తోంది. ఇది 27 దేశాలకు పాకడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ కరోనా వేరియంట్ ను ఎక్స్ఈసీగా పిలుస్తున్నారు. దీన్ని మొట్టమొదట జర్మనీలో గుర్తించారు. ఇది యూరప్ దేశాల్లో విజృంభిస్తోందని... జర్మనీతో పాటు, బ్రిటన్, నెదర్లాండ్స్, డెన్మార్క్ దేశాల్లో ఈ కొత్త వేరియంట్ పాజిటివ్ కేసులు అత్యధికంగా నమోదవుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి.

అయితే, కరోనా వైరస్ లోని ఇతర రకాలతో పోల్చితే ఎక్స్ఈసీ వేరియంట్ వ్యాప్తి చెందే వేగం తక్కువేనని నిపుణులు అంటున్నారు. చలికాలంలో దీని ప్రభావం అధికంగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇది ఒమిక్రాన్ వేరియంట్ పరంపరలోనిదే కాబట్టి, వ్యాక్సిన్ తో నివారించవచ్చని తెలుస్తోంది.


# ఎపి , తెలంగాణకు ట్రైనీ ఐపిఎస్ లు

అమరావతిఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 18 :



కేంద్రం ప్రభుత్వం ఎపి, తెలంగాణకు ట్రైనీ ఐపీఎస్‌లను కేటాయించింది.మొత్తం ఎనిమిది మంది ఐపిఎస్ లను ఈ రెండు రాష్ట్రాలకు పంపనుంది. ఏపీకి దీక్ష (హరియాణా), బొడ్డు హేమంత్ (ఏపీ), మనీశా వంగల రెడ్డి (ఏపీ), సుస్మిత (తమిళనాడు) ను కేటాయించింది..ఇక తెలంగాణకు మనన్ భట్ (జమ్ము కశ్మీర్), సాయి కిరణ్ (తెలంగాణ), రుత్విక్ సాయి కొట్టే (తెలంగాణ), యాదవ్ వసుంధర (ఉత్తర్ ప్రదేశ్)ను కేటాయించింది..ఇక ఈ కొత్త ఐపిఎస్ లు ఈ నెల 20న సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో జరిగే పాసింగ్ పేరేడ్ లో పాల్గొననున్నారు.. అనంతరం వారికి కేటాయించిన రాష్ట్రాలలో బాధ్యతలు స్వీకరిస్తారు.ది

# చంద్రబాబు.. అప్పటి వరకు మీ నోటికి తాళం వేసుకోండి: అంబటి రాంబాబు



అమరావతిఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 18 : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి టార్గెట్ చేశారు. ఈరోజు ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ... 'ఈ ప్రజాస్వామ్యంలో ఎవరి నోటికి తాళాలు వేస్తారు. అక్రమంగా ఉన్న మీ ఇంటికి ముందు తాళం వేయండి. అప్పటి దాకా మీ నోటికి తాళం వేసుకోండి చంద్రబాబు' అని ట్వీట్ చేశారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కూడా ఇటీవల ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. కృష్ణానది కరకట్టపై అక్రమంగా నిర్మించిన నివాసంలో చంద్రబాబు ఉంటున్నారని ఆయన విమర్శించారు. ఈ అక్రమ కట్టడాన్ని